MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 19-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# బాల్యానికి బాసటగా ఆపరేషన్ ముస్కాన్



- బాల కార్మికులకు చెక్ పెట్టేందుకు మార్గం
- ఆపరేషన్ ముస్కాన్‌తో 74 మందికి విముక్తి
- జిల్లా అంతటా దాడులు

2లో

ఆటపాటలతో కూడిన చదువులతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన బాల్యం వివిధ కారణాలతో నేడు బాలకార్మికులుగా మారిపోతున్నారు. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ వంటి కార్యక్రమాలు చేపడుతోంది. అయినా కూడా ఎక్కడో ఓ చోట బాల్యం బానిసగా మారుతూనే ఉంది. గత నెలలో జిల్లా వ్యాప్తంగా పోలీసు, కార్మిక, మహిళా శిశుసంక్షేమ, విద్యాశాఖల సంయుక్త ఆపరేషన్‌లో ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 74మంది బాలకార్మికులను రక్షించి చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచారు. వారితో పనులు చేయిస్తున్న యాజమానులపై కూడా కేసులు నమోదు చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత




బూర్గంపహాడ్, ఆగస్టు 28 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పట్టుకున్న సంఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గొమ్మూరు వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి టాటా మ్యాజిక్ వాహనంలో 10 బస్తాలు (5 క్వింటాళ్ల రేషన్ బియ్యం) రేషన్ బియ్యం కిలో రూ.17 చొప్పున కొనుగోలు చేసి వాహనంలో తీసుకువెళుతుండగా అందిన సమాచారం మేరకు ఎస్ఐ మేడా ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వెళ్లి టాటా మ్యాజిక్, బియ్యంను స్వాధీనం చేసుకుని వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆకస్మికంగా ఆసుపత్రి తనిఖీ..సెలవుపై వెళ్లిన వైద్య సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

గద్వాల : ఎలాంటి సమాచారం లేకుండా వైద్య సిబ్బంది సెలవులపై వెళ్లడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ( =అఓఘుఅ దీఘంష్ఘు ాష్ఘుఅని ) ఆదేశించారు. శుక్రవారం ఆలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పని చేస్తున్నప్పటికీ అనుకున్న స్థాయిలో రోగులు రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ సరైన వైద్య సేవలు అందించకుండా కర్నూల్ కు,ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులను హెచ్చరించారు. ఆసుపత్రిలోని పలువురు రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆహారాన్ని మెనూ ప్రకారం అందజేయాల న్నారు. ల్యాబ్ ను తనిఖీ చేసి ప్రతిరోజు వివిధ రకాల పరీక్షలను పక్కాగా చేస్తూ రోగులకు రిపోర్టును సకాలంలో అందజేయాలని ఆదేశించారు. గైనిక్, యూఎస్ జీ, ఫార్మసీ, ఈసీజీ, తదితర విభాగాలను సందర్శించి అక్కడి సిబ్బంది పనితీరును గమనించారు. హాజరు రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. కొంతమంది సిబ్బంది ఎక్కువగా సెలవులు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సరైన పనితీరు కనబరచకుంటే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లోని పొదలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.

# ఆర్యవైశ్య మహాసభ భవన నిర్మాణానికి సెప్టెంబర్ 13న శంకుస్థాపన

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్‌లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న భవనానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు ముహూర్తం ఖరారైంది. శంకుస్థాపనకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమయం కేటాయించారు. సెప్టెంబర్ 13న శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించినట్లు మహాసభ నాయకులు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి సమయం కోరగా, ఆయన వెంటనే స్పందించి సెప్టెంబర్ 13న సమయం కేటాయించారని పేర్కొన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, కోశాధికారి రేణుకుంట్ల గణేష్‌గుప్త, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇరుకుల్ల



రామకృష్ణ, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, ఉప్పల్ భగాయత్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ పలబట్ల ఆనంద్‌బాబు తదితరులు ఉన్నారు. ఐదు ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఈ భవనం ఆర్యవైశ్య సమాజానికి వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయనున్నట్లు నాయకులు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# అక్కచెల్లెళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అక్కచెల్లెళ్లను కలిసి ఆత్మీయంగా రాఖీలు కట్టించుకున్నారు. ఈ సందర్భంగా వారి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు ఎల్లప్పుడూ అండగా, తోడుగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. వారి సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి అక్కచెల్లెలి జీవితంలో రక్షాబంధన్ ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉడుత లక్ష్మి, అంజమ్మ, జి. లక్ష్మి, పద్మ, లత, భాగ్యమ్మ, పూజ, అండాలు తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ రోజే దారుణం.. పండుగకు ఇంటికొచ్చిన యువకుడిని

రాఖీ పండుగ కోసం ఇంటికి వచ్చిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో.. మణుగూరు కాందర్(వీఖ) గ్రూప్‌లోని 30 మంది మూకుమ్మడిగా దాడి చేసి అతడిని పొట్టనబెట్టుకున్నారు. పండుగపూట జరిగిన ఈ దుర్ఘటనలో శివ అనే ఇంటీరియర్ డిజైనర్ ప్రాణాలు కోల్పోయాడు. రాఖీ రోజునే చనిపోయిన తన సోదరుడికి కన్నీళ్లతో చివరి రాఖీ కట్టింది సోదరి. హైదరాబాద్‌లో ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్న శివ(28).. రాఖీ పండుగ సందర్భంగా సొంత గ్రామమైన మణుగూరుకు వచ్చాడు. తన వద్ద పనిచేసే సతీష్ అనే కార్మికుడి సోదరిని స్థానిక యువకులు కొందరు వేధిస్తుండడంతో గతంలో ఆ గ్యాంగ్‌ను శివ హెచ్చరించాడు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న ఆ గ్యాంగ్.. శుక్రవారం మాట్లాడుదామని శివను ఏరియా స్టోర్ గ్రౌండ్స్‌కు పిలిచి.. పక్కా ప్లాన్‌తో హత్య చేసింది. గతంలో తమను హెచ్చరించిన శివను అంతమొందించాలని గ్యాంగ్ హెడ్ రమ్మీ, అతని అనుచరులు అతడి హత్యకు పథకం వేశారు. రాఖీకోసం శుక్రవారం స్వగ్రామం వచ్చిన శివను.. మాట్లాడుతామని రియా స్పోర్ట్స్ గ్రౌండ్‌కు తీసుకెళ్లారు.సిటీ గైడ్లు అన్వేషించడం కాసేపట్లోనే అక్కడికి మణుగూరు కాందర్ గ్రూప్‌లోని 30 మంది చేరుకొని శివపై మూకుమ్మడిగా దాడి చేశారు. పిడిగుద్దులు గుద్దుతూ విచక్షణారహితంగా ఎంకే గ్యాంగ్ దాడి చేయడంతో ఊపిరితిత్తులు పగిలిపోయి, పక్కటెముకలు విరిగిపోయి శివ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. శివను కాపాడేందుకు ప్రయత్నించిన ఉదయ్ కుమార్ అనే యువకుడికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. శివ హత్య కేసులో ఏడుగురిపై దీఛీా సెక్షన్ 182(2), 103(2), 115(2), 190తో పాటు ఇతర కేసు నమోదు చేసిన పోలీసులు పరారైన వారి కోసం గాలిస్తున్నారు.

# బాల్యానికి బాసటగా.. 'ఆపరేషన్ ముస్కాన్'

కాగజ్‌నగం ఆటపాటలతో కూడిన చదువులతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన బాల్యం వివిధ కారణాలతో నేడు బాలకార్మికులుగా మారిపోతున్నారు. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ వంటి కార్యక్రమాలు చేపడుతోంది. అయినా కూడా ఎక్కడో ఓ చోట బాల్యం బానిసగా మారుతూనే ఉంది. గత నెలలో జిల్లా వ్యాప్తంగా పోలీసు, కార్మిక, మహిళా శిశుసంక్షేమ, విద్యాశాఖల సంయుక్త ఆపరేషన్‌లో ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 74మంది బాలకార్మికులను రక్షించి చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచారు. వారితో పనులు చేయిస్తున్న యాజమానులపై కూడా కేసులు నమోదు చేశారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమైంది. ఆర్థికఇబ్బందులు, అవగాహణ రాహిత్యంతో పిల్లలను బడి మాన్పించి పనికి పంపడం వారి భవిష్యత్తును చీకట్లోకి నెట్టడమే అవుతోంది. ప్రభుత్వం అందిస్తున్న ఉచితవిద్యతో పాటు ఇతర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. బాల్య వివాహాలు బాలకార్మిక వ్యవస్థకు తావులేకుండా వారి స్వేచ్ఛను, హక్కులను కాపాడాలి. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కేవలం అధికారుల బాధ్యతే కాదు. ప్రతి పౌరుడి బాధ్యత, ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్టు కన్పిస్తే, తప్పిపోయిన వారు అనాథ పిల్లలు కన్పిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అధికారులు చెబుతున్నారు. బాలల హక్కులను కాపాడేందుకు రాజ్యంగంలో స్పష్టమైన నిబంధనలున్నాయి. 6-14ఏళ్ల వయస్సు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించటం 14ఏళ్ల లోపు పిల్లలు ఏ రకమైన వ్యాపార, పారిశ్రామిక, సర్వీసు రంగాల్లో పనిలో పెట్టుకోవటం పూర్తి చట్టవిరుద్ధం. 14-18 ఏళ్ల లోపు కౌమార బాలలు పరిశ్రమలు, గనులు, ఇతర ప్రమాదకర పని వాతావరణాల్లో పనిచేయరాదు.



# విద్యార్థులకు రక్షణగా నిలుస్తున్న పోలీసులకు ఎస్ఎఫ్ఐ రక్షాబంధన్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు, మహిళలు, ఆడపిల్లల భద్రతకు కృషి చేస్తున్న పోలీసు అధికారులకు కృతజ్ఞతగా శంషాబాద్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్, ఎస్ఐ హర్షద్‌అలీలకు ఎస్ఎఫ్ఐ నాయకులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆడపిల్లల రక్షణ, విద్య, సమాన అవకాశాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎల్లప్పుడూ రక్షణగా నిలుస్తున్న పోలీసుల సేవలను గుర్తుచేసుకుంటూ రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపామని అన్నారు. రక్షాబంధన్‌ను కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే పరిమితం చేయకుండా, సమాజంలోని మహిళలు, ఆడపిల్లల రక్షణ, భద్రత పట్ల ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసే రోజుగా చూడాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించడంతో పాటు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నియంత్రణకు పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మత్తు పదార్థాల ప్రభావం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వాటి నియంత్రణలో పోలీసులు చేస్తున్న కృషికి ఎస్ఎఫ్ఐ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల భద్రత, మహిళల రక్షణ, ఆడపిల్లల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పనిచేస్తుందని కేవై ప్రణయ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్ సోహెల్, నిహారిక, శ్రావణి, కిరణ్, రుద్రాక్ష, సాయి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ

### ప్రతి ఆడపడుచుకు అన్నగా అండగా ఉంటా: ఈర్ల రాజు ముదిరాజ్



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 28:** రక్షాబంధన్ పౌర్ణమి సందర్భంగా అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మండల ప్రజలకు, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్రంలోని అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన చెల్లెలి చేత రాఖీ కట్టించుకుని పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని, ప్రేమ, నమ్మకం, ఆత్మీయ బంధానికి ప్రతీక అని ఈర్ల రాజు ముదిరాజ్ అన్నారు. సమాజంలోని ప్రతి ఆడపడుచును తన చెల్లెలిగా భావించి వారి గౌరవం, భద్రత, ఆత్మగౌరవం కోసం అన్నగా అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో మహిళల గౌరవం, భద్రత, సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నారీశక్తి బలపడితే కుటుంబం, సమాజం, దేశం బలోపేతమవుతుందని పేర్కొన్నారు. మతం, కులం, ప్రాంతం, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఆడపడుచును గౌరవించాలని కోరారు. ప్రజల కష్టాల్లో అండగా ఉంటూ, వారి సంతోషంలో భాగస్వామిగా ఉంటానని తెలిపారు. ప్రజలు తనను నాయకుడిగా మాత్రమే కాకుండా తమ కుటుంబంలోని ఒక అన్నగా భావించే స్థాయికి చేరుకోవడమే తన ఆకాంక్ష అని అన్నారు. రక్షాబంధన్ పర్వదినం ప్రతి ఇంట్లో ప్రేమానురాగాలు నింపాలని, ప్రతి ఆడపడుచు జీవితంలో సంతోషం, భద్రత, అభివృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఈర్ల రాజు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి రక్షాబంధన్ సాక్ష్యం

### మహిళల గౌరవం, భద్రతే సమాజ ప్రగతికి పునాది: నీలం మధు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 28:** అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, బాధ్యతలకు రక్షాబంధన్ పండుగ సాక్ష్యంగా నిలుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా శుక్రవారం పలువురు మహిళలు ఆయన నివాసానికి చేరుకుని నీలం మధుకు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు మిఠాయిలు అందించి ఆప్యాయంగా పలకరించారు. రక్షాబంధన్ భారతీయ సంస్కృతిలో ఎంతో పవిత్రమైన పండుగ అని, ఇది కేవలం రాఖీ కట్టే సంప్రదాయం మాత్రమే కాదని నీలం మధు అన్నారు. పరస్పర విశ్వాసం, ఆత్మీయత, రక్షణకు ఇచ్చే మాటకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి మహిళ గౌరవంగా, భద్రంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. సోదరభావం, సామాజిక ఐక్యతను పెంపొందించే రక్షాబంధన్ వంటి పండుగలు ప్రజల మధ్య ఆత్మీయతను మరింత పెంచుతాయని నీలం మధు అన్నారు.



## కొత్త పెన్షన్లకు ఆగస్టు 31లోగా దరఖాస్తులు చేసుకోవాలి

### సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 28:** చేయూత సామాజిక భద్రత పింఛన్ల పథకం--2026 కింద అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. అర్హులైన వారు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం పోస్టర్, బ్యానర్, కరపత్రాలను అదనపు కలెక్టర్ పాండు, జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్‌డీఏ అదనపు పీడీ సూర్యారావుతో కలిసి ఆవిష్కరించారు.

**అర్హతలు ఇవీ..**

వితంతువులు: 18 ఏళ్లు పైబడిన వారు, భర్త మరణ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి. ఒంటరి మహిళలు: 18 ఏళ్లు పైబడి, భర్తతో విడిపోయి లేదా వదిలివేయబడి కనీసం ఏడాది పూర్తయిన వారు. గ్రామీణ ప్రాంతాల్లో 30 ఏళ్లు, పట్టణ ప్రాంతాల్లో 35 ఏళ్లు పైబడిన అవివాహిత మహిళలు కూడా అర్హులు. దివ్యాంగులు:లివయస్సుతో సంబంధం లేకుండా అర్హత. SADAREM/UDID ధృవీకరణతో కనీసం 40 శాతం వైకల్యం ఉండాలి. రక్త సంబంధిత దివ్యాంగులు: తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, హీమోఫీలియా బాధితులు SADAREM/UDID ధృవీకరణ కలిగి ఉండాలి. కల్లుగీత కార్మికులు: 50 ఏళ్లు పైబడిన వారు, సహకార సంఘ సభ్యత్వం, ఎక్సైజ్ శాఖ

**ధృవీకరణ అవసరం**

చేనేత కార్మికులు: 50 ఏళ్లు పైబడిన వారు, చేనేత--జౌళి శాఖ ధృవీకరణ ఉండాలి. ఫైలేరియా బాధితులు: గ్రేడ్‌Ž--II, గ్రేడ్--III బాధితులు అర్హులు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు, పురపాలక కమిషనర్లు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. చేయూత అధికారిక వెబ్‌సైట్?లోని "జప్త్రవఎబ్ష్ఘు ాజూజూశ్రీఅష్ఢ్అశీఅ ఖీశీతీఎం" ద్వారా దరఖాస్తు ఫారాలను పొందవచ్చన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. మహిళా సమాఖ్యల సహకారంతో వితంతువులు, ఒంటరి మహిళలకు దరఖాస్తు ప్రక్రియలో సహాయం అందించాలని సూచించారు.

## తెలంగాణలోని ప్రతి ఆడపడుచుకు రక్షణగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అరాచకాల నేపథ్యంలో, తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డ సంరక్షణకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వేళలా అండగా నిలబడుతుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ తెలిపారు. శుక్రవారం రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డిని వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టడం జరిగిందని, ఆ సందర్భంగా ఆయన చూపిన ప్రేమాదరణ, సోదర భావం ప్రతి తెలంగాణ ఆడపడుచు గర్వించదగ్గదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తూ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడే తనలాంటి ఎందరో సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు పొందడం జరిగిందని, అంతేకాకుండా మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ని వారి నివాసంలో కలిసి రాఖీ కట్టి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మహిళలందరి తరపున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తనకు సహకరించి దీవెనలు అందించిన పెద్దలకు, ఈ కార్యక్రమ మొదటి నుంచి చివరి వరకు తమకు సంపూర్ణ సహకారం అందించి, వెన్నుతట్టి నడిపించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ శుభ సందర్భాన్ని జిల్లాలోని ప్రతి మహిళకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.

## శివాలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాలకు మకరతోరణం బహుకరణ

### లవ్లీ హెయిర్ స్టైల్ మునుగోడు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని శివరామాలయానికి మండల కేంద్రానికి చెందిన లవ్లీ హెయిర్ స్టైల్,మునుగోటి యాదయ్య జయమ్మ దంపతులు, కుమారుడు బాలకృష్ణ దంపతులు ఆలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల విగ్రహాలకు 40 వేల రూపాయల విలువగల మకరతోరణం అందజేశారు..శ్రావణమాసం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్యబృందం ఆలయములో అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. యాదయ్య కుటుంబసభ్యులను అభినందించారు.



# మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు....



**క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మసీద్‌బండలోని బీజేపీ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు భిక్షపతి యాదవ్ కి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ కి పలువురు బీజేపీ మహిళా నాయకురాళ్లు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హఫీజ్‌పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష-మహేష్ యాదవ్ , అంజయ్య నగర్ బీజేపీ నాయకురాలు ఆమని, అలాగే వివిధ డివిజన్లకు చెందిన మహిళా నాయకురాళ్లు భిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్‌లకు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ:"రాఖీ పండుగ అనేది అక్కాతమ్ముళ్ళు, అన్నాచెల్లెళ్ళ ప్రేమానురాగాలకు ప్రతీక. ఒకరికొకరు రక్షణగా నిలుస్తూ, సంతోషాలను పంచుకునే విశిష్టమైన పండుగ ఇది. తోడబుట్టిన బంధం మాత్రమే కాకుండా సమాజంలో సోదరభావాన్ని, రక్షణ భావాన్ని పెంపొందించడంలో రాఖీ పౌర్ణమి కీలక పాత్ర పోషిస్తుంది. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్,దేవాల్ యాదవ్, సీతారామరాజు, జితేందర్,రాజు యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో నీళ్లు నిలువకుండా శుభ్రపరచుకోవాలి


**11వ వార్డులో 'డ్రై డే-ఫ్రైడే'**

**మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**



**వనపర్తి ఆగస్టు 28 క్రైమ్ మిర్రర్:**మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో శుక్రవారం 'డ్రై డే-ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ గణేష్, స్థానిక కౌన్సిలర్ పర్వీన్ షకీల్ పాల్గొన్నారు. వార్డు వీధుల్లో పర్యటించి ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ఇళ్ల వద్ద నిల్వ ఉన్న నీటిని పారబోసి, కూలర్లు, పాత టైర్లు, తొట్టెలు, డబ్బాలను శుభ్రం చేయించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ వారానికి ఒక రోజు (ప్రతి శుక్రవారం) తప్పనిసరిగా 'డ్రై డే'గా పాటించి ఇళ్లలోని నీటి పాత్రలను శుభ్రం చేసుకొని ఎండబెట్టాలని కోరారు. కమిషనర్ గణేష్ మాట్లాడుతూ..దోమల ఉత్పత్తిని అరికట్టడంలో మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని తెలిపారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలన్నారు. వార్డు కౌన్సిలర్ పర్వీన్ షకీల్ మాట్లాడుతూ. వార్డు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, వార్డు నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి హోమం



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ సభ్యులు రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ వీరాంజనేయ స్వామివారికి అభిషేకం, అలంకరణతో పాటు ప్రత్యేక హారతి నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంతో ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండిపోయాయి. ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ, గద్దె యాదగిరి, పగిడిమర్రి సూర్యనారాయణ, కోట శ్యామ్ కుమార్, గంజి ధనంజయ, కెంచె నరసింహులు, ఆలయ అర్చకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమద్దలమ్మ బోనాల కార్యక్రమం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీమద్దలమ్మ బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జర్ యాదగిరి, జిల్లా ప్రశాంత్, జిల్లా నరసింహ, వడ్డేపల్లి మురళి, గంజి భాస్కర్, జిల్లా అనంత, కోట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# నేపాల్ వరదల్లో పెద్దకాపర్తి మహిళ గల్లంతు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నేపాల్‌లో సంభవించిన భారీ వరదల్లో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన కందిమల్ల సుహాసిని రెడ్డి (42) గల్లంతైనట్లు సమాచారం. దీంతో ఆమె కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సుహాసిని రెడ్డి తన భర్త నన్నూరి సంజీవరెడ్డి, ఇద్దరు కుమారులతో కలిసి కొంతకాలంగా ఆస్ట్రేలియాలో నివాసం ఉంటున్నారు. హైదరాబాద్‌లోని ఇంటి గృహప్రవేశ కార్యక్రమం కోసం ఈ నెల 19న కుటుంబంతో కలిసి భారత్‌కు వచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం ఈ నెల 23న విహారయాత్ర నిమిత్తం నేపాల్‌కు వెళ్లారు. అయితే నేపాల్‌లో భారీ వర్షాలు, వరదలు సంభవించడంతో సుహాసిని రెడ్డి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆమె కోసం సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# పల్లెల్లో వెల్లివిరిసిన రాఖీ సందడి..!!

**- అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు అద్దం పట్టిన రాఖీ**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ సందర్భంగా అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచే మహిళలు, చిన్నారులు రాఖీలతో సందడి చేశారు. అక్కాచెల్లెళ్లు, చెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి వారి నుదుటన తిలకం దిద్ది మిఠాయిలు తినిపించారు. అన్నదమ్ములు తమ సోదరీమణులకు కానుకలు అందించి జీవితాంతం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండలంలోని గ్రామాల్లో రాఖీ పండుగ సందడి కనిపించింది. పట్టణాలు, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సైతం సొంత గ్రామాలకు చేరుకోవడంతో కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు రాఖీ వేడుకల్లో పాల్గొని అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటుకున్నారు. రక్త సంబంధానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, పరస్పర గౌరవానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. సోదరసోదరీమణుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకున్నారు.



# భావన ఋషి నగర్‌లో మార్కండేయ ట్రస్ట్ భవనంలో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాఖీ పౌర్ణమి సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో భక్త మార్కండేయ స్వామికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గాయత్రి ధారణ, గాయత్రి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులు, స్థానికులకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ, కాశీగారి యాదగిరి, ఉస్కెమూరి విజయ్ కుమార్, ఉస్కెమూరి శ్రీనివాస్, సామల యాదయ్య, ఏర్వ కుమారస్వామి, కైరం కొండ శ్రీనివాస్, ఇప్పలపల్లి



చిరంజీవి, కొంపల్లి జగదీష్, సిద్దిరాల రాజ్ కుమార్, దశపతి బిక్షపతి, దశపతి రాజు, కులబాంధవులు పాల్గొన్నారు....

# అక్రమ నిర్మాణాల పై సీఎంసీ కొరడా..

### 14 భవనాలు కూల్చివేత....

**క్రైమ్ మిర్రర్ : సైబరాబాద్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. గురువారం మూడు జోన్ల పరిధిలో టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో 22 అనధికార నిర్మాణాలను గుర్తించారు. గుర్తించిన వాటిలో 14 భవనాలను అధికారులు కూల్చివేశారు. మరో 2 భవనాలకు నోటీసులు జారీ చేశారు. మిగిలిన 6 కేసులను తదుపరి కూల్చివేత చర్యల కోసం నిబంధనల ప్రకారం ప్రొసీడ్ అవుతున్నట్లు సీఎంసీ తెలిపింది. అక్రమ నిర్మాణాలను గుర్తించి క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను కమిషనర్ ఆదేశించారు. నిబంధనలు



ఉల్లంఘించి నిర్మించే ప్రతి అక్రమ కట్టడంపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు.



# కులమతాలకు ప్రతీక రాఖీ పండగ : గుండా నిరంజన్

### గుండా నిరంజన్ కు రాఖీ కట్టిన మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ అక్క చెల్లెలు

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి:** కులమతాలకు ప్రతీక రాఖీ పండగ అని మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ అన్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మల్కాజిగిరి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆశ ఆధ్వర్యంలో గుండా నిరంజన్ కు రాఖీలు కట్టారు. మహిళా కాంగ్రెస్ లో ముస్లింలు కూడా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని రాఖీలు కట్టి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ ఎంతో పవిత్రంగా జరుపుకుంటామని అక్క తమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల ఆప్యాయత, అనురాగానికి రక్షాబంధన్ ప్రతీక అని కొనియాడారు. రక్షాబంధన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ నాయకురాలు భాగ్యలక్ష్మి జన, చైతన్య, చిన్న రాణి, రోజా రమణి, జిన్ని, మహాలక్ష్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో 13వ వార్డు కౌన్సిలర్ సిహెచ్ అశోక్ ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ సిహెచ్ అశోక్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకులు అన్నదాతను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ పురాతన శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని, మహిమగల ఆలయంలో స్వామివారికి అభిషేకాలు చేయడం పూర్వజన్మ సుకృతమని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డికి రాఖీ కట్టిన సోదరి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, నవనీత దంపతులకు వారి సోదరి చిగురింత లతా మల్లారెడ్డి రాఖీ కట్టి ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధం, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకున్నారు. సోదరి లతా మల్లారెడ్డి రాఖీ కట్టి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన సోదరి ఆశీస్సులు స్వీకరించి, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర--సోదరీమణుల బంధం మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు

### --- శ్రావణమాసం, మూడవ శుక్రవారం ప్రత్యేక పూజలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. మహిళా భక్తులు విచ్చేసి సామూహిక కుంకుమార్చన జరిపారు. ఆలయ కమిటీ పర్యవేక్షణలో ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ నేతృత్వంలో అర్చకులు గోవింద్ మిశ్రా, దుర్గేష్ శుక్లా, సూరజ్ తివారీ లు ఇతర పూజాదికాలను అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, బెలిదె సత్యనారాయణ, కుమ్మరి దేవి, ఏళ్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.





# మియాపూర్ సర్కిల్‌లో అక్రమ షెడ్ల పై సిఎంసీ బుల్డోజర్....

**క్రైమ్ మిర్రర్ మియాపూర్ ప్రతినిధి :** అక్రమ నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిఎంసీ కొరడా ఝులిపిస్తోంది. మియాపూర్ సర్కిల్ పరిధిలోని బీ కే ఎన్‌క్లేవ్ లో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లను అధికారులు ఈరోజు మధ్యాహ్నం కూల్చివేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్లను గుర్తించిన టౌన్ ప్లానింగ్ విభాగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందంతో కలిసి డెమోలిషన్ చేపట్టింది. అంజయ్య నగర్ ఘటన నేపథ్యంలో సిఎంసీ పరిధిలో ఎక్కడా అక్రమ కట్టడాలను ఉపేక్షించబోమని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన ప్రతి నిర్మాణాన్ని కూల్చివేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# 6వ హాకీ ఇండియా సీనియర్ మెన్ ఇంటర్ డిపార్ట్‌మెంట్ చాంపియన్‌షిప్‌కు ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌కు ఆహ్వానం....



**క్రైమ్ మిర్రర్ గచ్చిబౌలి:** గచ్చిబౌలి హాకీ మైదానంలో సెప్టెంబర్ 4 నుండి 14 వరకు జరగనున్న 6వ హాకీ ఇండియా సీనియర్ మెన్ ఇంటర్ డిపార్ట్‌మెంట్ చాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ హాకీ ఆధ్వర్యంలో ఆహ్వానాలు పంపిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్) బత్తిని సురేష్ ని తెలంగాణ హాకీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ చాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన 20 జట్లు పాల్గొననున్నట్లు తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ సెక్రటరీ భీం సింగ్ తెలిపారు. టోర్నీలో దేశంలోని పలువురు ప్రముఖ హాకీ క్రీడాకారులు, ప్రముఖులు పాల్గొననున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కమ్ టాక్స్ అధికారి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా గాయత్రిలు అందజేత



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ భక్తమార్కండేయ స్వామి దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆలయంలో గాయత్రి హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరందాసు ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవాలయ అధ్యక్షులు కొంగరి కృపానంద్ ,కుల సంఘం అధ్యక్షులతో కలిసి గాయత్రిలు అందజేశారు.

# వీధి వ్యాపారుల షాపుల తొలగింపులో మున్సిపాలిటీకి సంబంధం లేదు

**నిర్ణయం పూర్తిగా ఎన్ హెచ్ ఏ ఐ పరిధిలోనిదే..**

**చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాగర్‌కర్నూల్ చౌరస్తాలో వీధి వ్యాపారుల షాపుల తొలగింపు వ్యవహారంతో మున్సిపాలిటీ పాలకవర్గానికి ఎలాంటి సంబంధం లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ స్పష్టం చేశారు. శుక్రవారం వారు నాగర్‌కర్నూల్ చౌరస్తాను సందర్శించి వీధి వ్యాపారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. హైవే విస్తరణలో భాగంగా జాతీయ రహదారి పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగానే వీధి వ్యాపారుల షాపులను తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నిర్ణయం పూర్తిగా ఎన్ హెచ్ ఏ ఐ పరిధిలోనిదేనని ఆమె పేర్కొన్నారు.

**సమస్యను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయొద్దు...**

వీధి వ్యాపారుల సమస్యను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయాలు చేయడం సరికాదని చైర్‌పర్సన్ విమర్శించారు. పదేళ్ల పాటు కల్వకుర్తి మున్సిపాలిటీలో పదవులు అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను తెలుసుకోకుండా మున్సిపాలిటీపై ఆరోపణలు చేయడం తగదన్నారు. తాను



ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటానని స్పష్టం చేసిన చైర్‌పర్సన్.. వీధి వ్యాపారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ స్థలం కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీధి వ్యాపారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మున్సిపాలిటీ పాలకవర్గం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ ఏజాస్, కొల్లోజు రాజేష్ కుమార్, నాజియా మక్బూల్, చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, రమాకాంత్ రెడ్డి, గణేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాహియాఖాన్, నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల అంకితభావ సేవలకు అభినందన

**హోమ్‌గార్డ్ వరలక్ష్మికి ఘన వీడ్కోలు**

**190 మంది హోమ్‌గార్డ్స్‌కు జాకెట్ల పంపిణీ చేసిన అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో హోమ్‌గార్డ్‌గా 18 సంవత్సరాల పాటు వివిధ విభాగాల్లో అంకితభావంతో సేవలందరించిన హోమ్‌గార్డ్ వరలక్ష్మి(35వ బ్యాచ్) పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అకాడమీ సెమినార్ హాల్‌లో అడ్మిన్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె.ప్రసాద్, అడ్మిన్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అండ్ డీజీపీ అభిలాష బిస్త్ గౌరవ అతిథిగా హాజరై హోమ్‌గార్డ్ వరలక్ష్మిని సత్కరించి, ఆమె అందించిన సేవలను అభినందించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ అకాడమీ దేశంలో అత్యుత్తమ శిక్షణా సంస్థగా గుర్తింపు పొందడానికి అధికారులు, శిక్షణార్థులతో పాటు సపోర్టింగ్ స్టాఫ్ అందిస్తున్న సహకారం, అంకితభావం ప్రధాన కారణమని పేర్కొన్నారు. అకాడమీలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న సుమారు 200 మంది హోమ్‌గార్డ్స్ నిరంతరం అందిస్తున్న సేవలను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. పదవీ విరమణ చేస్తున్న హోమ్‌గార్డ్ వరలక్ష్మి గత 18 సంవత్సరాలుగా అకాడమీలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ గత రెండు సంవత్సరాలుగా తన వద్ద ఎంతో అంకితభావంతో పని చేశారని డైరెక్టర్ అభినందించారు. ఆమె సేవలు, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఖాళీగా ఉండకుండా తనకు నచ్చిన ఏదో ఒక పనిలో నిమగ్నమై ఆరోగ్యాన్ని



కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని వరలక్ష్మిని డైరెక్టర్ కోరారు. కుటుంబ సభ్యులు కూడా ఆమె ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.


**190 మంది హోమ్‌గార్డ్స్‌కు జాకెట్ల పంపిణీ...**

ఈ సందర్భంగా అకాడమీలో విధులు నిర్వహిస్తున్న 190 మంది హోమ్‌గార్డ్స్‌కు ఖాకీ రంగు జాకెట్లను అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ పంపిణి చేశారు. చలి, వర్షాకాలంలో విధులు నిర్వహించే హోమ్‌గార్డ్స్‌కుఈ జాకెట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు వెల్ఫేర్ డి.మురళీధర్, అడ్మిన్ కె.ఆర్.కె.ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, రామారావు, తిరుపతి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీరాజు, మహేష్, శ్రీను. రామకృష్ణ, ఫణి, ఔట్‌డోర్, ఇండోర్ ఫ్యాకల్టీతో పాటు అకాడమీ సిబ్బంది, హోమ్‌గార్డ్స్ పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ

**నార్సింగిలో సోదరుడికి రాఖీ కట్టిన దీపిక**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు నార్సింగి సర్కిల్ పరిధిలో ఘనంగా జరిగాయి. రాఖీ పండుగ సందర్భంగా దీపిక తన సోదరుడికి ఆప్యాయంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా సోదరుడి చేతికి రాఖీ కట్టి, పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు.



అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను ప్రతిబింబించే రాఖీ పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకున్నారు. రక్షాబంధన్ ప్రతి కుటుంబంలో ప్రేమానురాగాలను మరింత పెంపొందించాలని ఆకాంక్షిస్తూ సోదరసోదరీమణులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## తమ్ముళ్లకు రాఖీ కట్టిన అక్కలు

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కలు తమ తమ్ముళ్లకు, చెల్లెళ్లు అన్నలకు ప్రేమానురాగాలతో రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా అక్కలు తమ చిట్టి తమ్ముళ్లకు ప్రత్యేకంగా రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకలు సోదర సోదరీమణుల అనుబంధాన్ని మరింత బలపరిచాయి.

## తమ్ముడికి రాఖీ కట్టిన అక్కలు అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు

**- మార్కండేయ నగర్‌లో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలు**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని అక్కలు తమ చిన్ని తమ్మునికి రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. తమ్ముని నుదుట తిలకం దిద్ది, రాఖీ కట్టి వారి సుఖసంతోషాలను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్కలు తమ్మునిపై ప్రేమ అనురాగాలతో రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి పతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాలతో వేడుకల్లో పాల్గొన్నారు. అక్కాచెల్లెళ్ల ప్రేమకు, అన్నదమ్ముల ఆప్యాయతకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతాయని తెలిపారు. “రాఖీ దారం చిన్నదైనా.. అందులో దాగి ఉన్న ప్రేమానుబంధం ఎంతో గొప్పది” అంటూ వేడుకల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు....

## రాఖీ అంటే రక్షణ...ఆత్మీయ బంధం..ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్):** మునుగోడు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో శుక్రవారం రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలను ప్రజలు అత్యంత కోలాహలంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.తోడబుట్టిన అన్నదమ్ముల క్షేమాన్ని కాంక్షిస్తూ సోదరీమణులు రక్షా సూత్రాలు (రాఖీలు) కట్టి, తీపి తినిపించి తమ ప్రేమానురాగాలను చాటుకున్నారు. సహోదరులు తమ అక్కాచెల్లెళ్లకు ఆశీర్వాదాలు అందిస్తూ, తోబుట్టువులుగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు.పండుగ సందర్భంగా మునుగోడులోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి.బస్టాండ్‌లు, ప్రధాన రహదారులు ప్రయాణికులతో రద్దీగా మారాయి. వ్యాపార సముదాయాలు రాఖీల కొనుగోళ్లు, మిఠాయి దుకాణాల వద్ద కొనుగోలుదారులతో సందడిగా కనిపించాయి. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది.

# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, తొలి దశ పైలట్ ప్రాజెక్టుగా నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని చెప్పారు. త్వరలో మరో నాలుగు నియోజకవర్గాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, ఇందులో భూమి విలువ సుమారు రూ.50--60 లక్షలు, నిర్మాణ వ్యయం సుమారు రూ.10--15 లక్షలు ఉంటుందని వివరించారు. ఇంత విలువైన ఇంటిని పేద కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబంలోని మహిళ పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇతర ఛార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. గతంలో పేదలకు ఇళ్లు కేటాయించే సమయంలో వారి నివాస ప్రాంతాలకు 30--40 కిలో మీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల ఉపాధి, పిల్లల చదువులు, స్థానిక సామాజిక సంబంధాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే లేదా సమీప ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ బహిరంగ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపడుతున్నామని చెప్పారు. లక్కీ డ్రాలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు జరిగినట్లు కాదని స్పష్టం చేశారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భౌతికంగా పరిశీలించి, పత్రాలు మరియు అర్హతలను ధ్రువీకరించిన అనంతరం తుది ఎంపిక, కేటాయింపు జరుగుతుందని తెలిపారు. మొదటి విడత లక్కీ డ్రాలో ఇల్లు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ప్రభుత్వ భూమిని సమీకరించి ఇళ్ల నిర్మాణాన్ని విస్తరించినప్పుడు మిగిలిన అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి విడతల్లో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఒకసారి లక్కీ డ్రాలో పేరు రాకపోయిందని దరఖాస్తు ముగిసిపోయినట్లు కాదని, అర్హులైన వారికి తదుపరి దశల్లో కూడా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఒక సంవత్సరంలోపు ఇళ్లను సిద్ధం చేసి లబ్ధిదారులకు తాళాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇది కేవలం ఇల్లు ఇచ్చే కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, భద్రమైన భవిష్యత్తు, పిల్లలకు మెరుగైన జీవితం, మహిళలకు ఆస్తిపై హక్కును కల్పించే కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అనే నిబద్ధతతో ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. స్థానిక శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఇల్లు లేని పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. హౌసింగ్ బోర్డు ఎండీ పి.వి. గౌతమ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కేటాయించిన 480 ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఈ ఇళ్ల కోసం మొత్తం 1,881 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తూ లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రాలో పేరు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వెయిటింగ్ లిస్ట్ నిర్వహించి, భవిష్యత్ దశల్లో మరిన్ని ఇళ్లు మంజూరైనప్పుడు వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు హౌసింగ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఎండీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) డాక్టర్ కె.కిరణ్మయి, రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, నాయకులు కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్,సరికొండ వెంకటేష్, ఎల్లప్ప, బండారి యాదగిరి నేత, బాస శ్రీనివాస్ నేత, గట్టయ్య, శరణమ్మ, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతి వివాహానికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్

**ఉచితంగా వివాహ మండపం, విందు భోజనం ఏర్పాటు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** చుక్కాపూర్ గ్రామానికి చెందిన పూజా లక్ష్మోని వివాహానికి ఉప్పల వెంకటేష్ అండగా నిలిచారు. సెప్టెంబర్ 4న జరగనున్న పూజా వివాహానికి తలకొండపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ వివాహ మండపాన్ని ఉచితంగా అందించడంతో పాటు, తన ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహానికి హాజరయ్యే బంధువులకు విందు భోజనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా పూజా తన చెల్లెలు, తమ్ముడితో కలిసి ఉప్పల వెంకటేష్‌ను కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా గత 12 ఏళ్లుగా తన విద్యాభ్యాసానికి సహకరిస్తున్న మాకం శ్రీనివాస్‌తో కలిసి వెంకటేష్‌కు రాఖీ కట్టి, శాలువాతో సత్కరించారు.పూజా కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ ఆమె వివాహానికి అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. వివాహ మండపాన్ని ఉచితంగా అందించడంతో పాటు విందు భోజనాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పలువురు ఆయన సేవాభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ నాయక్, చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం, దిశ రిపోర్టర్ చంద్రకుమార్, వార్డు సభ్యుడు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సయ్యద్ సమద్ మృతి చెందాడు. రోజువారీ పనిలో భాగంగా గ్రోసరీ సరుకుల డెలివరీకి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సయ్యద్ సమద్ నార్సింగిలోని ఫస్ట్ క్లబ్ గ్రోసరీ స్టోర్‌కు సంబంధించిన సరుకులను డెలివరీ చేసేందుకు తన హోండా షైన్ ద్విచక్రవాహనం టిఎస్13ఈపి8085పై నార్సింగి నుంచి గండిపేట్ వైపు బయలుదేరాడు. ఉదయం సుమారు 11:15 గంటల సమయంలో నార్సింగి బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ప్రమాదం జరిగింది. అతని ద్విచక్రవాహనం రోడ్డు డివైడర్‌పై ఏర్పాటు చేసిన ట్రీ పాట్‌ను ఢీకొన్నట్లు, అదే సమయంలో గండిపేట్ నుంచి నార్సింగి వైపు వస్తున్న టాటా ఈవీ వాహనం టిఎస్07జెటి8599 అతడిని ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో సమద్ తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే సమద్ సోదరుడు సయ్యద్ సాదత్ సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే సమద్ అపస్మారక స్థితిలో ఉండటంతో వెంటనే చికిత్స కోసం లంగర్‌హౌస్‌లోని రెనోవా ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సయ్యద్ సాదత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరును, ఖచ్చితమైన కారణాలను




నిర్ధారించేందుకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన వాహనాలు, సీసీటీవీ ఫుటేజ్, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలను సేకరించి విశ్లేషిస్తున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ఇందులో ఎవరి బాధ్యత ఉందనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# హిందూ ఐక్యతకు ప్రతీకగా 47వ భాగ్యనగర్ గణేష్ ఉత్సవాలు

**నార్సింగిలో అధికారులతో సమన్వయ సమావేశం.. ఉత్సవాల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించేందుకు నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ప్రారంభమైన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఈ ఏడాది 47వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ కన్వీనర్ వై. శ్రీధర్, సహ కన్వీనర్ బొక్కా బాల్‌రెడ్డితో పాటు ప్రతినిధులు నాగేష్, సిద్ధప్ప, రవికాంత్‌రెడ్డి, జయదీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్, మున్సిపాలిటీ, పోలీస్ తదితర శాఖల అధికారులతో ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. మండపాల వద్ద పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక సదుపాయాలు, నిమజ్జన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉత్సవ సమితి ప్రతినిధులు కోరారు.




ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. సనాతన ధర్మ పరిరక్షణ, హిందూ ఐక్యతే భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన లక్ష్యాలని తెలిపారు. గత 46 ఏళ్లుగా కొనసాగుతున్న ఉత్సవాలు 47వ సంవత్సరంలో మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, మున్సిపాలిటీ, పోలీస్ శాఖలు సంపూర్ణ సహకారం అందించి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని కోరారు. భక్తులు, నిర్వాహకులు సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ప్రతిపాదిత అర్బన్ గవర్నెన్స్ బిల్లుపై ఎమ్మెల్యేలకు సిటీజన్స్ కౌన్సిల్ బహిరంగ లేఖ

**ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని విజ్ఞప్తి**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** 1955 నాటి జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 2026 కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లుపై సమగ్ర పరిశీలన చేయాలని ది సిటీజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పౌరసంఘాల ప్రతినిధులు శాసనసభ్యులకు బహిరంగ లేఖ రాశారు. సీతారం దూళిపాల, అంధే లక్ష్మణ్‌రావు, ఆరీఫ్ మహమ్మద్, బొడ్డు శ్రీధర్, ఆకుల నరేష్ తదితరులు ఈ లేఖ ద్వారా ప్రతిపాదిత బిల్లులో 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి అనుగుణంగా వికేంద్రీకరణ, ఎన్నికైన స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తి, ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ప్రతి వార్డులో సమర్థవంతమైన వార్డు కమిటీలను ఏర్పాటు చేసి, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, సివిల్ సొసైటీ, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రోజువారీ పౌర సమస్యల పరిష్కారానికి కమిషనర్, జోనల్, డిప్యూటీ కమిషనర్లకు తగిన ఆర్థిక, పరిపాలనా అధికారాలు ఇవ్వాలని కోరారు. అలాగే పన్నుల విధానంలో ప్రజలపై అదనపు భారం పడకుండా పారదర్శకమైన, న్యాయమైన విధానాన్ని అనుసరించాలని, ఎన్నికైన కార్పొరేటర్లకు తగిన అధికారిక గుర్తింపు, సంస్థాగత పాత్ర కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యానికి స్పష్టమైన పరిమితులు, చట్టపరమైన రక్షణలు ఉండాలని పేర్కొన్నారు. ప్రతిపాదిత అప్పీలేట్ అథారిటీకి తగిన న్యాయపరమైన అధికారాలు, స్వతంత్రత కల్పించి మున్సిపల్ వివాదాలను వేగంగా పరిష్కరించేలా చూడాలని కోరుతూ, సెప్టెంబర్‌లో జరగనున్న శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే ముందు ప్రజాహిత దృష్టితో సమగ్రంగా పరిశీలించాలని శాసనసభ్యులకు సిటీజన్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.






## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి రాఖీ కట్టిన మునుగోడు సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా హైదరాబాద్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి ఎమ్మెల్యే కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు..

## ఘనంగా 43వ గాయత్రి ధారణ కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** శ్రీ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 43వ గాయత్రి ధారణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీల ఆరాధ్యదైవమైన శ్రీ మార్కండేయ స్వామి, గాయత్రీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంఘ సభ్యులు జంజం (గాయత్రి) మార్చుకున్నారు. అనాదిగా పద్మశాలీల ఆరాధ్యదైవంగా శ్రీ మార్కండేయ స్వామిని కొలుస్తూ రాఖీ పౌర్ణమిని నూలు పూర్ణిమగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మ్యాకల రాజేందర్ ఆధ్వర్యంలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి వార్షిక నివేదికలను ప్రవేశపెట్టడంతో పాటు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన పద్మశాలి విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన, ఉన్నత విద్యలో సీట్లు పొందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాకం రమేష్, కోశాధికారి గంజి హరిప్రసాద్, కౌన్సిలర్ బోడ నర్సింహా, సంఘం నాయకులు, మహిళా కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సోదర--సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

**నియోజకవర్గ సోదరీమణులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆయన సోదరీమణులు యశోదమ్మ, రామేశ్వరమ్ములు కలిసి రాఖీలు కట్టి ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోదరీమణుల ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకు రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రతి సోదరి సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మాధవి, కుమారుడు కృష్ణవంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.